
ఎస్. వి. మహేష్ బాబు

# పసి మనసు

ఉదయం నుండి నుగుణమ్మ వెక్కివెక్కి ఏడుస్తున్నది. కన్నీళ్లతో పూర్తిగా తడిసిపోయిన తలదిండు, చెంపలపై ఎండిన కన్నీటి చారలు, ఎర్రగా ఉబ్బిన కళ్లు ఆమె ఎంతగా ఏడ్చిందో సాక్ష్యం చెబుతాయి. దుఃఖంతో తను పది గంటలుగా ఆ గదిలో మంచమ్మీద పడి వున్నానని, వచ్చి మంచినీళ్లయినా ముట్టలేదన్న సంగతి పూర్తిగా మరిచిపోయింది. అయినా ఆమెకు ఆకలి తెలియటం లేదు. ఎంతసేపూ ఆమె కళ్ల ముందు ఆ దృశ్యమే కదలాడి కంట తడి పెట్టిస్తున్నది. మునల్ది తన కొడుక్కి పెట్టిన శావనార్థాలు చెవిలో



మారుమ్రోగి గుండెకోత రగిలిస్తున్నది.

శ్రావణ శుక్రవారం. ఉదయాన్నే సుగుణమ్మ తలస్నానం చేసి, పూలబుట్టతో పూజగదిలోకి వెడుతుండగా, "చక్రి ఉన్నాడా?" ఓ ముసలావిడ గేటు బయట నిలబడి అడిగింది. ఈ మధ్య రేషన్ కార్డు ఇప్పించమని బ్రతిమిలాడుతూ, కొడుక్కోసం చాలా మంది వస్తుండటంతో ఆమె కూడా అలాంటి అవసరమేదో కలిగి వచ్చి ఉంటుం దనుకుంది సుగుణమ్మ.

రాత్రి ఆలస్యంగా ఇంటి కొచ్చిన కొడుకు నిద్రపోతుండటం చూసి, మొదట లేవకూడదనుకుంది కాని, 'చలిలో ఎంత దూరం నుండి వచ్చిందో పెద్దావిడ!' అని జాలిపడి గట్టిగా కేకేసి కొడుకును లేపింది.


అరగంటలో పూజగదిలో నుండి బయటికొచ్చిన సుగుణమ్మకు ముసల్ది అరుస్తుండటం విన్పించి, అటువైపు చూసింది.

"నా కొడుక్కి మాయామాటలు చెప్పి, ఆ పిల్లను అంటగట్టావ్ కదరా! నీ పాపం ఊరకే పోదు! నా ఉసురు కొట్టి ఏడాది తిరక్కముందే నువ్వు మట్టిలో కలిసిపోతావ్!" అని శాపనార్థాలు పెడుతూ ముసల్ది టక్కున వంగి దోసిలి నిండా మట్టినెత్తి చక్రి నెత్తిన గుమ్మరించింది. ఊహించని ఈ సంఘటనతో తలనిండా, చెవుల్లో, మెడంతా మట్టినిండి పోవటంతో దులుపుకుంటూ...

"ఏయ్! న న్నంటావెందుకు? వెళ్లి నీ కొడుకునే అడుగుపో!" అని చక్రి చెబుతున్నా వినకుండా బండబూతులు తిడుతుండటం చూసి, సుగుణమ్మ మనస్సు విలవిల లాడింది. ముసలిదాని మాటల్ని బట్టి, ఆమె సురేష తల్లి అని గ్రహించింది సుగుణమ్మ.

వీలైనంతలో ఒకరికి మేలు చేయటమే కానీ చీమకైనా హాని చేయని తన కొడుకు నెత్తినిండా బజారు మట్టిపోసి శపిస్తున్నదే! మానవత్వ ముందా ఆమెకు?

జరిగిందేమిటో తెలుసుకోకుండా ఇంటి మీదికొచ్చి అన్యాయంగా తిట్టి పోస్తున్నదే, ఆమె కసలు హృదయ మనేదుందా?




నిజంగా తన కొడుకు వాళ్ళ కన్యాయం చేసి వుంటే, ముందుగా తనతో చెప్పి వుండాల్సింది కాదా?

ఎంతో నిష్ఠతో పూజ చేసి భర్త, కొడుకును చల్లగా చూడమని ముక్కోటి దేవతలకు దండం పెట్టుకున్న నిముషానికే ఇలాంటి దృశ్యం చూడాల్సి రావటం తనకు పరీక్ష పెడుతున్నాడా ఆ భగవంతుడు?

తల్లికి ఇంతకు మించిన శిక్ష మరొకటుందా?

దుఃఖంతో పెదవు లదరుతుండగా బెడ్ రూంలోకిపోయి మంచంపై వాలిపోయింది సుగుణమ్మ. అవిశ్రాంతంగా గంటసేపు ఆమె కళ్ళు వర్షిస్తూనే ఉన్నాయి.

కొడుకు చేసిన పనేమిటో సుగుణమ్మకు తెలుసు. అదెంత మాత్రమూ తప్పు కాదు. సుగుణమ్మ కొడుకు చక్రి, సురేష ఇద్దరూ మంచి స్నేహితులు. సురేష్ ఈ మధ్యన ప్రేమలో పడ్డాడు. సురేష్ రోజూ ఆమె కొరకు వాళ్లింటికి వెళ్లడం, ఆ పిల్లతో చనువుగా వుండటం అమ్మాయి అక్క, బావలకు బాగా తెలుసు. అయినా ఏనాడు వాళ్లు సురేష్‌ను వారించలేదు. అసలు ఏ ఉద్దేశంతో మా ఇంటి చుట్టు తిరుగుతున్నావని, మా అమ్మాయితో స్నేహం చేస్తున్నావని ఎన్నడూ నిలదీయలేదు. దాంతో వాళ్లు ప్రేమించుకోవటంతో పాటు మరో అడుగు ముందుకెళ్లిపోయారు.

నిన్న ఆ పిల్లకు డౌటొచ్చి, లేడీ డాక్టరు వద్దకెళితే, నెల తప్పావని చెప్పింది. వెంటనే ఆమె సురేష్‌ను పట్టుకుని విషయం చెప్పి, తాళి కట్టమంది.

సురేష్ మనసులో చెడు ఉద్దేశమేమీ లేకపోయినా, మరో మూడు నెలల్లో పరీక్ష లయిపోతాయి, అప్పటివరకు పెళ్లివాయిదా వేద్దామని నచ్చజెప్పాడు.

అన్ని రోజులు ఆగాలంటే, తన విషయం బయటపడిపోతే ప్రమాదమని భయపడి, 'ససేమిరా వీల్లేదు, కుదర్దు' అన్నదామె. ఈ సాయంత్రం లోగా తమ పెళ్ళి జరిగిపోవాలని, లేదా తను చీటీ వ్రాసిపెట్టి ప్రాణ త్యాగం చేసుకుంటానని ఖండితంగా చెప్పేసింది. ఆ పిల్ల మొండితనం, తెగింపు తెలిసిన సురేష్ దిక్కుతోచక చక్రితో మొర పెట్టుకుని, తన సమస్యకు పరిష్కారం సూచించమని అడిగాడు.

చక్రి బాగా ఆలోచించి, సురేష్‌ను వెంటబెట్టుకుని వెళ్లి అమ్మాయి అక్క, బావను కలిశాడు. వాళ్లు ప్రేమించుకున్న విషయం, వెంటనే పెళ్ళి జరిగిపోవలసిన పరిస్థితి గురించి ఓపిగ్గా వివరించాడు. కాని పెద్దవాళ్ల కిద్దరికీ ఈ పెళ్లి ఇష్టం లేదు.

పైగా మూర్ఖంగా ఆలోచించి, "పోలీసులకు చెబుతాం, కోర్టు కీడుస్తాం" అని చిందులు వేశారు. ప్రేమికులు మరీ చిన్న పిల్లలేమీ కాదనీ, ఇద్దరికీ మైనారిటీ తీరి చాలా రోజు లయ్యిందని గుర్తు చేసి, కోప్పడకుండా మరోసారి నిదానంగా ఆలోచించమని సముదాయించినా వారు నిర్ణయం మార్చుకోలేదు.

ఇంత జరిగాక, పిల్లను ఇంట్లో వుండనిస్తే, తమ పరువు, మర్యాదలు మంట గలుస్తాయని, కట్టుబట్టలతోనే బయటికి గెంటేసి, మళ్లీ ముఖం చూపించొద్దని శాసించారు.

సమస్య మరింత జటిలం కాగా, 'ఎందుకైనా మంచిది మీ యింటికి కూడా వెళదాం' అని చక్రి సలహా ఇస్తే సురేష్ వద్దన్నాడు. వాళ్లింట్లో చదువు నేర్చిన వారెవరూ లేరని, వాళ్లింత కన్నా మూర్ఖంగా ప్రవర్తిస్తారని సురేష్ ఇష్టపడలేదు. ఆఖరుకు ఆ అమ్మాయి కోరిక మేరకు గుళ్ళో పెళ్లి నిర్ణయం తీసుకున్నారు. అప్పటి కప్పుడు మిగతా స్నేహితు లందరికీ విషయం తెలియపరిచి, అంతా చందాలు వేసుకుని సంగమేశ్వరాలయంలో పెళ్లికి ఏర్పాట్లు చేశారు. పంతులు గార్ని తీసుకొచ్చారు. పూల దండలు, స్వీట్లు కొనుక్కొచ్చారు. ఫోటో గ్రాఫరుకు కబురు పెట్టారు. ఆ వీధిలోని కొందరు పెద్ద మనుషులను ఆహ్వానించి, వాళ్లందరి సమక్షంలో, అమ్మాయి మెడలో పసుపు కొమ్ము కట్టాడు సురేష్.

ఈ తతంగమంతా పూర్తయి, వధూవరులకు శుభాకాంక్ష లంద జేసి, ఆటోలో వాళ్లను పంపించి తను ఇంటి కొచ్చేసరికి బాగా పొద్దుపోయింది. రాత్రే అన్ని సంగతులు తల్లితో చెప్పాడు చక్రి.

కొడుకు చేసిన పనిలో సుగుణమ్మకు తప్పేమీ కనిపించలేదు. కేవలం ప్రేమించుకోవటం వరకే పరిమితమైయుంటే మరేమీ పర్వాలేదు కానీ, నెల తప్పినతర్వాత తొందరగా పెళ్లి జరిపించటమే శ్రేయస్కరం కాదా?

ఎదిగిన ఆడపిల్ల తమ కళ్ళెదుటే ఒక మగాడితో చనువుగా మెదిలితే అభ్యంతర పెట్టకపోగా, ఇంత జరిగాక కూడా కళ్యాణం జరిపించటం మాని, ఇంటి నుండి గెంటెయ్యడం వివేకవంతులు చేసే పనేనా?

కొడుకు తెచ్చే కట్నం మీద ఆశ పెంచుకునుందేమో? ఆ తల్లి అన్యాయంగా తన కొడుకును నిందించింది కాని, ఈ పెళ్లి జరగకపోతే ఆ పిల్ల భవిష్యత్తు ఏమయ్యేది?

ప్రేమ కబుర్లు చెప్పి, అవసరం తీరినతర్వాత ముఖం చూపించని వారెందరో వున్నారు. అలాంటిది సురేష్ పెళ్లి చేసుకోవటానికి సంసిద్ధత

వ్యక్తం చేసినవుడు మళ్లీ మనస్సు మారిపోకముందే మూడు ముళ్లు వేయించేయటం తెలివయిన వని. ఆ వని చేసిన తన కొడుకును అర్థం చేసుకోక మంచి రోజు అని కూడా చూడకుండా నెత్తిన మన్నుపోసి శావనార్థాలు పెట్టిందే పెద్ద మనిషి ఆమెకు మాతృత్వ మేమిటో తెలియదా?

తలిచి, తలిచి కుమిలిపోసాగింది సుగుణమ్మ. తమ్ము డింటికి వెళ్తూ చెప్పిపోవటానికొచ్చిన వక్కింటి జయమ్మతో జరిగింది చెప్పి కన్నీళ్లు పెట్టుకుంది.

"బుద్ధున్న ప్రతీవాడు, నీ కొడుకు చేసిన వనిని సమర్థిస్తాడు. తెలివిలేని మూర్ఖులన్న మాటల్ని ఎంత మాత్రమూ వట్టించుకోవలసిన అవసరం లేదు. మంచి మనసున్న చక్రికి భగవంతు డెప్పుడూ మేలు చేస్తా" డని నచ్చజెప్పి సుగుణమ్మ కళ్ళు తుడిచింది జయమ్మ.

జయమ్మ మాటలతో కొద్దిగా ఊరట చెందింది కాని ఆమె వెళ్లిన వెంటనే మళ్లీ మొదటికొచ్చింది సుగుణమ్మ.

సాయంత్రం తమ్ముడింటి నుండి తిరిగొచ్చిన జయమ్మ, ఇంకా వక్క వీడని సుగుణమ్మను చూసి, గట్టిగా మందలించింది. "ఇంట్లో వుంటే ను వ్విలాగే బాధవడతావు గాని, వద! అలా గుడి కెళ్ళొవద్దాం! కాస్త మనశ్శాంతి చిక్కుతుంద"ని బలవంతాన సుగుణమ్మను బయల్దేరదీసింది.

"భగవంతుడా! నా కొడుక్కి లోకజ్ఞానం ప్రసాదించు. వరుల కోసం మంచి వని చేసి కూడా వాడివాళ నా ఎదుటే తిట్లు, శావనార్థాలు పొందాడు. ఇది నేను భరించలేను. అందరిలా వాడూ తన వనేమిటో తాను చూసుకుంటూ బుద్ధిగా వుండేటట్లు చూడు!" అని మొక్కుకుంది గుడిలో సుగుణమ్మ.

పూజారి ఇచ్చిన ప్రసాదం కొబ్బరి ముక్కలు, నగానికి తుంచిన అరటి వళ్లు తీసుకుని మంటపం చివర కూర్చున్నా రిద్దరు.

కొబ్బరి ముక్కలు తాము తిని, అరటి వళ్లు మాత్రం అప్పుడే బండెడు పుస్తకాలతో బడి నుండి




తిరిగొస్తున్న పూజారి కొడుక్కు యిచ్చారు.

శ్రావణ శుక్రవార మయినందున కాబోలు వట్టు చీరలతో ముత్తయిదువలు వస్తూ, పోతూ వుండటంతో గుళ్ళో కాస్త సందడిగానే వుంది.

మంటవం దిగువలో పూజారి భార్య నీళ్ల బిందె నెత్తుకొని వస్తూ, చూడక అరటి తొక్కపై కాలు పెట్టిందేమో? జారి వడబోయి, ఆఖరి నిముషంలో అతికష్టమ్మీద నిలదొక్కుకోగలిగింది గాని, లేకపోతే కాలో, చెయ్యో విరిగుండేవి. ఆమె చేతిలోని బిందె మాత్రం సొట్టబడిపోయి, కొద్ది దూరం దాక దొర్లుకుంటూ పోయింది.

"మిమ్మల్ని తగలెయ్య! అరటి తొక్క ఇక్కడేనా వడేసేది?" అని కోవంతో అక్కడే మట్టిలో ఆడుకుంటున్న ఓ కుర్రాడి వీవు మీద గట్టిగా చరిచింది పూజారి భార్య.

"అబ్బా!" అని గట్టిగా కేకేసి దూరంగా పారిపోయా డా కుర్రాడు. జారిపోతున్న నిక్కర్ను పైకి లాక్కుంటూ "అది నేను వడయ్యలేదు. ఎవ రేసారేమో? నాకు తెలియదు." అని నంజాయిషీ చెప్పుకున్నాడు. ఇదంతా చూసి "అయ్యో పావం! అనవసరంగా దెబ్బలు తిన్నా డా పిల్లవాడు" అంది జయమ్మ.

"అస లక్కడ ఆ తొక్కను వడేసింది ఆమె కొడుకే! వంతులు గా రిచ్చిన ప్రసాదంలో నుండి అరటి ముక్కలు, మనం ఇందాక ఆమె కొడుక్కి ఇస్తే వాడు తిని, తొక్కల్ని అక్కడ వెయ్యటం నేను చూశాను. నలుగురి యెదుట జారివడబోయానన్న ఉక్రోషంతో, అనవసరంగా చేతికి చిక్కిన ఆ పిల్లవాడి వీవు వగులగొట్టింది పూజారి భార్య." వివరించింది జయమ్మ.

తడి చేతుల మూలాన దెబ్బ గట్టిగా తగిలిందేమో? చాలా సేపటి వరకు వీవు రుద్దుకుంటూ, బిత్తరపోయి నిల్చున్నా డా కుర్రాడు. చిరిగిన వాడి చొక్కాలోంచి వీవు, ఆ మేరకు ఎర్రబడి వుండటం కన్పిస్తున్నది.

గుడిలో గంటల మ్రోత పూర్తిగా తగ్గిపోయే వరకు గడిపి, ఇంటికి బయల్దేరారు జయమ్మ సుగుణమ్మ.

జయమ్మ చెప్పినట్లుగా, ప్రొద్దుటి నుండి అనుభవించిన బాధ, దిగులు మటుమాయమైపోయి, శాంతి లభించినట్లయ్యింది సుగుణమ్మకు.

చెప్పులేసుకొని గుడి బయటికొచ్చే సరికి అక్కడ బోరింగు వంపు వద్ద పూజారి భార్య బట్ట లుతుకుతుండటం, ఇందాక ఆమె చేతిలో దెబ్బలు తిన్న ఆ కుర్రాడు ఆయాస వడుతూ, ఎగిరెగిరి బోరింగు కొడుతుండటం లైటు వెలుతురులో కన్పించింది.

"చూశావా! ఇందాక తను అరటి తొక్క వడేయకున్నా అనవసరంగా ఆమె తన వీవు వగులగొట్టినా, అదేమీ మనసులో పెట్టుకొనక ఎలా నిస్వార్థంగా ఆమెకు సహాయవడుతున్నాడో చూడు!

"ఎందుకో తెలుసా?

"వాడిది వసి మనసు. ఆ మనసులో కరుణయే తప్ప కల్మషం, కక్షలంటే యేమిటో తెలియదు. అలాగే నీ కొడుకు కూడా!

"వయసొచ్చినా మీ వాడిది కూడా చిన్న పిల్లల మనస్తత్వమే. అందుకే మాటలు వడుతూ కూడా మంచి వనులు చేయటం మానడు!" క్లుప్తంగా భోధించింది జయమ్మ.

జయమ్మ చెప్పిన ఒక్క మాటతోనే పూర్తిగా "గీతాసారం" గ్రహించిన దానిలా సుగుణమ్మ ముఖం వికసించింది. ★

